


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 154 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు ఆదివారం 8 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥
VOLUME :1 ISSUE :154 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SUN 8 FEBRUARY 2026 PRICE : 1/- RS
Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం..

# ఇది చారిత్రక ఘట్టం

- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి శంకుస్థాపన
- ఇది కేవలం ఏపీకి కాదని, యావత్ భారతదేశ చరిత్రలో ఒక చారిత్రక రోజని సీఎం వ్యాఖ్య
- క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుందన్న ధీమా
- హైదరాబాద్‌కు హైటెక్ సిటీలా, దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అవుతుందని ప్రకటన
- ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి రానున్నట్లు వెల్లడి



"ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్‌కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, "1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని

- మిగతా 2లో



## వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకున్నప్పుడు...

## జగన్ కు ఏంటి బాధ?

- తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందన్న శ్రీనివాసవర్మ
- కల్తీ జరిగిందని వైవీ, భూమన, చెవిరెడ్డి ఇప్పుకున్నారని వ్యాఖ్య
- స్వామివారికి హారతి ఇచ్చే నెయ్యిని కల్తీ చేశారని మండిపాటు

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంపై కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ నివేదిక ప్రకారం నిబంధనల ఉల్లంఘన జరిగిందని చెప్పారు. లడ్డూల తయారీకి ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరిగిందని అన్నారు. కానీ, ఈ వ్యవహారంలో వైసీపీ నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదంగా

- మిగతా 2లో



## సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు...

### కదిలిపోయిన పవన్ కల్యాణ్

- బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో
- వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గజ్జలవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు
- కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు
- ఈ రోడ్డు మంజూరుతో విద్యార్థులు, రైతుల కష్టాలకు తెర

"పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# అంగరంగ వైభవంగా శ్రీశైల బ్రహ్మోత్సవాలు

తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఒకే గిరిశృంగం ద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. సంకల్ప, పూజా సందర్భాలలో శ్రీశైలానికి ఏ దిగ్భాగంలో ఉన్నామో భగవంతునికి తెలియ చేసుకునే సాంప్రదాయాన్ని బట్టి క్షేత్ర ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది. పురాణాల్లో వర్ణితమైన ఎనిమిది శృంగాలతో, నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలతో, చంద్ర, సూర్య కుండాది పుష్కరిణులతో, లతలు, వృక్ష సంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు కలిగి శ్రీశైల మల్లన్న దేవుని సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వ నింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీ నది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసా ల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్య కశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారు తున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు. స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరి స్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు గురుచరిత్ర చెబుతోంది. నృసింహ సరస్వతి స్వామి ఇప్పటికీ కదళీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తాత్రేయ భక్తులు విశ్వసిస్తారు. శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తుసంపదలు సమర్పించారు. శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీన మైనవి. మొదటిదైన ఘంటామఠం – శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు దుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది. ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178–1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి.ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ఫిబ్రవరి 8తేదీ నుండి నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 8న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఆంధప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీశైలం క్షేత్ర మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం పట్టువస్త్రాలు అందజేస్తారు. 15వ తేదీన మహా శివరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు. ప్రభోత్సవం, నంది వాహన సేవ. లింగోద్భవ కాలంలో మహారుద్రాభిషేకం, కళ్యాణోత్సవం నిర్వహించ నున్నారు. ఈ ఉత్సవాల్లో స్వామి వారు వివిధ వాహనాలను అధిరోహించి, తిరు వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అనుగ్రహం కలిగిస్తారు. ప్రత్యేకించి మహాశివరాత్రి నాడు స్వామి వారికి ప్రభోత్సవం, నందివాహన సేవలతో పాటు అనేక విశేష కార్యక్రమాలను నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ కారణంగా స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంటుంది. జ్యోతిర్ముడి కలిగిన శివ స్వాములకు మాత్రమే నిర్దిష్ట వేళల్లో ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉంటుంది.

# శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు... సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేశ్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు నేడు అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు.ఈ సందర్భంగా వారు సీఎం చంద్రబాబుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికతో పాటు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆయనకు ఆశీర్వచనం అందించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు.దీనిపై స్పందించిన సీఎం, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు,

భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా హాజరుకావాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సీఎం చంద్రబాబును ఆహ్వానించారు.

# వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకున్నప్పుడు... జగన్ కు ఏంటి బాధ?

- మొదటి పేజి తరువాయి

ఉన్నాయని విమర్శించారు. కల్తీ నెయ్యి విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముగ్గురూ కల్తీ జరిగిందని ఒప్పుకున్నారని శ్రీనివాసవర్మ అన్నారు. కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకున్నప్పుడు... జగన్ కు ఏంటి బాధ అని ప్రశ్నించారు. బోలేబాబాకు పాల ఉత్పత్తి, డెయిరీ లేకపోయినా నెయ్యి తయారు చేశారని వివరించారు. టెండర్ల నిబంధనల్లో పెద్ద ఎత్తున మార్పులు చేశారని... అవినీతి కోసం అలా చేశారని అన్నారు. ఆ నెయ్యితోనే స్వామివారికి హారతి ఇస్తామని... అలాంటి నెయ్యిని కల్తీ చేశారని మండిపడ్డారు. అర్హత లేని వారికి నెయ్యి కాంట్రాక్టు ఎలా ఇస్తారని ప్రశ్నించారుశ.

# భారత వ్యాక్సిన్లు రాకపోవడం మా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారింది

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ నుంచి అందుబాటు ధరల్లో లభించే వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోవడం పాకిస్థాన్‌కు ఆర్థికంగా భారంగా మారిందని ఆ దేశ ఆరోగ్య మంత్రి ముస్తఫా కమల్ వెల్లడించారు. భారత వ్యాక్సిన్లు గత ఏడాది నుంచి రావడం లేదని అన్నారు. వీటి దిగుమతి కోసం వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతోందని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు పెను భారంగా మారిందన్నారు.

ప్రస్తుతం ప్రతి సంవత్సరం 400 మిలియన్ డాలర్లతో వ్యాక్సిన్లను దిగుమతి చేసుకుంటున్నామని, వీటిలో 49 శాతం ఖర్చులను 'గావీ' (గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్ అండ్ ఇమ్యునైజేషన్) ద్వారా పని చేసే అంతర్జాతీయ సంస్థలు, మిగతా 51 శాతం ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. స్థానికంగా వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రారంభించకపోతే 2031 నాటికి దిగుమతి కోసం రూ.10 వేల కోట్ల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికి వ్యాక్సిన్ల సరఫరాకు అంతర్జాతీయ సహకారం ముగిసిపోతుందని అన్నారు.అత్యంత పేద దేశాల్లోని పిల్లలకు వ్యాక్సిన్ అందించడానికి 'గావీ' పనిచేస్తుంది. 'గావీ' సాయంతో పాకిస్థాన్ అత్యంత చౌకగా టీకాలను సేకరించేది. వీటిలో ఎక్కువగా భారత్ నుంచే వస్తాయని, అవి అందుబాటు ధరల్లో ఉంటాయని పాకిస్థాన్ మంత్రి

వెల్లడించారు. కరోనా సమయంలో లక్షలాది కొవిడ్ వ్యాక్సిన్లను భారత్ నుంచి సేకరించడానికి 'గావీ' సహాయం చేసిందని అన్నారు.పాకిస్థాన్ ప్రభుత్వం ప్రస్తుతం పౌరులకు 13 రకాల వ్యాక్సిన్లను ఉచితంగా అందిస్తోంది. అయితే ఏ వ్యాక్సిన్‌ను కూడా స్థానికంగా ఉత్పత్తి చేయడం లేదు. 24 కోట్ల జనాభాతో ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన ఐదో దేశంగా పాకిస్థాన్ ఉంది. ప్రతి సంవత్సరం 62 లక్షల జననాలు నమోదవుతుండటంతో వ్యాక్సిన్లకు డిమాండ్ పెరిగింది.

# సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు... కదిలిపోయిన పవన్ కల్యాణ్

చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను చూసి చలించిపోయిన ఆయన, తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, వారు తమ కష్టాలను వివరిస్తూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఈ వీడియో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. విద్యార్థుల ఆవేదనను చూసిన ఆయన వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లి విద్యార్థులకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయి.ఇదిలా ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే 'పల్లెపండగ 1.0, 2.0', సాస్కీ నిధులతో కలిపి సుమారు రూ. 55 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 641 రోడ్ల నిర్మాణం జరుగుతోంది. వీటికి అదనంగా, తాజాగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గజ్జలవారిపల్లి రోడ్డును ప్రత్యేకంగా మంజూరు చేయడం గమనార్హం.

# పండ్లు కాసే సమయంలో రాష్ట్రాన్ని కసాయికి అప్పగించొద్దు

బడ్జెట్ లో ఏపీకి పెద్ద పీట వేశారని... రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ. 10,134 కోట్లు, అమరావతి కోసం రూ. 1,120 కోట్లు కేంద్ర బడ్జెట్ లో కేటాయించారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. కేంద్రం సాయంతో ఏపీలోని కూటమి ప్రభుత్వం అనేక ప్రాజెక్టులను సాధించిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని తెలిపారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని... పండ్లు కాసే సమయంలో రాష్ట్రాన్ని కసాయికి అప్పగించవద్దని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఎన్నో విజయాలను సాధిస్తోందని రామ్మోహన్ నాయుడు కొనియాడారు. వికసిత్ భారత్ దిశగా దేశం దూసుకుపోతోందని అన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి, దేశ శ్రేయస్సే లక్ష్యంగా మోదీ ముందుకు సాగుతున్నారని చెప్పారు. దేశ ప్రజల భవిష్యత్తును నిర్దేశించే విధంగా, యువత ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించేలా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. రాబోయే 20 ఏళ్ల పాటు 7 శాతం వృద్ధి రేటు కొనసాగేలా నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను రూపొందించారని కితాబునిచ్చారు.

# క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం.. ఇది చారిత్రక ఘట్టం

- మొదటి పేజి తరువాయి

వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం" అని ఉద్వేగంగా ప్రసంగించారు.తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావాలి. ఒకటి రెండు నెలల్లో ఒప్పందాలు పూర్తిచేసి, ఈ ఏడాది చివరికల్లా తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 14 నాటికి మరో రెండు క్వాంటమ్ సెంటర్లను కూడా ప్రారంభిస్తాం"

అని లక్ష్యాలను నిర్దేశించారు. 2030 నాటికి రాష్ట్రంలో 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులను తయారు చేయాలనే బృహత్ ప్రణాళికను ఆయన వివరించారు.

అమరావతిని ప్రపంచ పటంలో నిలపాలన్న తన సంకల్పానికి బలం చేకూరుస్తూ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈ నెల 16న అమరావతికి రానున్నట్లు చంద్రబాబు ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు రేపింది. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువారేనని గుర్తు చేస్తూ, వారి ప్రతిభను రాష్ట్ర భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని

చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక హబ్‌గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

## చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే

- మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టు విషయంలో ఇరువురు నేతల వైఖరిని ఆమె తప్పుబట్టారు.వైసీపీ ప్రభుత్వంపై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్ల పాలనలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశంలో నిద్రపోయిన వైసీపీ, ఇప్పుడు ఓటమి తర్వాత ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు" అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్జీటీ వద్ద బలమైన వాదనలు వినిపించకుండా, కేంద్రం నుంచి అనుమతులు తీసుకురాకుండా ఇప్పుడు ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు. "ఐదేళ్లు ప్రధాని మోదీకి దత్తపుత్రుడిగా ఉన్న జగన్‌కు అప్పుడు సీమకు నీళ్లివ్వాలని గుర్తుకురాలేదా?" అని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను 6 నెలల్లో పూర్తి చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, సీమ ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆమె విమర్శించారు.

మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు సంగమేశ్వరం వద్ద కాకుండా ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కడతామని చెప్పడాన్ని కూడా షర్మిల తప్పుబట్టారు. "ఎవరిని మోసం చేయడానికి ఇద్దరూ కలిసి ఈ నాటకాలు ఆడుతున్నారు? మోదీ దగ్గర సాగిలపడి సీమకు అన్యాయం చేస్తారా?" అని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు. ఇద్దరు నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని, సీమ ప్రయోజనాలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్‌లో చైనా పెట్టుబడులు..

బిలియనీర్ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని ఏరోస్పేస్ సంస్థ 'స్పేస్‌ఎక్స్' వ్యవహారంపై సమీక్ష జరపాలని ఇద్దరు అమెరికన్ డెమొక్రటిక్ సెనేటర్లు డిమాండ్ చేశారు. ఈ సంస్థలో చైనాకు చెందిన పెట్టుబడిదారులు రహస్యంగా వాటాలు కొనుగోలు చేశారని, ఇది అమెరికా జాతీయ భద్రతకు పెను ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రక్షణ శాఖ (ఋాణ) కార్యదర్శి పీట్ హెగ్సెత్‌కు వారు లేఖ రాశారు. మసాచుసెట్స్ సెనేటర్ ఎలిజబెత్ వారెన్, న్యూజెర్సీ సెనేటర్ ఆండీ కిమ్.. రక్షణ శాఖకు రాసిన లేఖలో ఈ ఆందోళనలను ప్రస్తావించారు. స్పేస్‌ఎక్స్ రక్షణ శాఖకు ఒక ప్రధాన కాంట్రాక్టర్‌గా ఉందని గుర్తుచేశారు. ఇటీవల బయటపడిన కోర్టు రికార్డులు, మార్చిలో వచ్చిన ఒక ప్రోపబ్లికా పరిశోధనాత్మక కథనాన్ని వారు తమ లేఖలో ఉటంకించారు. ఆఫ్‌షోర్ ఖాతాల ద్వారా స్పేస్‌ఎక్స్‌లో చైనా పెట్టుబడిదారులకు వాటాలు కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారని ఈ నివేదికలు ఆరోపిస్తున్నాయి."వ్యూహాత్మక రంగాల్లో ప్రత్యర్థి దేశాల నుంచి వచ్చే విదేశీ పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ విధానాలకు ఇది విరుద్ధం. కీలకమైన సైనిక, నిఘా, పౌర మౌలిక సదుపాయాలను ఇది ప్రమాదంలో పడేస్తుంది" అని సెనేటర్లు పేర్కొన్నారు. రక్షణ శాఖతో స్పేస్‌ఎక్స్‌కు 5.9 బిలియన్ డాలర్ల లాంచ్ సర్వీస్ కాంట్రాక్టుతో సహా బిలియన్ల డాలర్ల విలువైన ఒప్పందాలున్నాయి.

"మన జాతీయ భద్రతా వ్యవస్థకు మూలస్తంభంగా ఉన్న స్పేస్‌ఎక్స్ లాంటి సంస్థపై చైనా వంటి ప్రత్యర్థి దేశం పెత్తనం చెలాయించగలిగే అవకాశం ఉండడం ప్రమాదకరం" అని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కంపెనీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని చైనా పెట్టుబడిదారులు తెలుసుకుని, అమెరికా జాతీయ భద్రతను దెబ్బతీసే ప్రమాదం ఉందని సెనేటర్లు హెచ్చరించారు. స్పేస్‌ఎక్స్‌లో చైనా ప్రభావంపై తాము లేవనెత్తిన ప్రశ్నలకు, ఈ భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరించడానికి డీఓడీ ఎలాంటి చర్యలు తీసుకోబోతోందో ఫిబ్రవరి 18లోగా తెలియజేయాలని వారు తమ లేఖలో కోరారు.

# 'అరెస్ట్' ఎప్పుడు చేయాలంటే.. పోలీసులకు సుప్రీం కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు సతేందర్ కుమార్ అంటిల్ వర్సెస్ సీబీఐ కేసులో జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్ కే సింగ్ ల ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. వ్యక్తిగత స్వేచ్ఛతో కూడుకున్న విషయం కాబట్టి అరెస్టుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులకు సూచించింది.

**సుప్రీం బెంచ్ సూచనలు ఇవే..**

క్రిమినల్ కేసుల్లో ఫిర్యాదు అందిన తర్వాత రెండు దశల పద్ధతిని పాటించాలని దర్యాప్తు అధికారికి కోర్టు సూచించింది. సదరు కేసు విచారణలో అరెస్టు తప్పనిసరా? కాదా?.. బీఎన్ఎస్ సెక్షన్ 33, సెక్షన్ 35 ప్రకారం అరెస్టు చెయ్యవచ్చా? లేదా? అనేది వ్యక్తిగతంగా నిర్ణయించుకోవాలని పేర్కొంది. ఈ ప్రక్రియలో ఆర్టికల్ 21 (వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కు) ప్రకారం పౌరులకు కల్పించిన హక్కుల ఉల్లంఘన జరగకుండా జాగ్రత్తపడాలని హెచ్చరించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులు అందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని; నిందితుడు, సహ నిందితుడనే భేదాలు ఏవీ మినహాయింపు కాదని స్పష్టం చేసింది. అదే సమయంలో అరెస్టుకు సంబంధించి పోలీసులకు చట్టం కల్పించిన మినహాయింపులనూ సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బీఎన్ఎస్ సెక్షన్ 35(1)(బి) ప్రకారం.. ఎలాంటి వారెంట్ లేకున్నా పోలీసులు అరెస్టు చేయవచ్చనే నిబంధనను ప్రస్తావిస్తూ.. ఈ రూల్ ప్రకారం వారెంట్ లేకుండా ఎవరినైనా అరెస్టు చేయొచ్చని భావించరాదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# ఇంటర్ ప్రాక్టికల్ సెంటర్లను పరిశీలించిన ఆర్ ఐ ఓ



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 7**

కందుకూరు నందు జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ సెంటర్లను ఆర్ఐఓ టి. వరప్రసాద్ రావు పరిశీలించారు. కందుకూరులో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాలు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివేక జూనియర్ , కళాశాల, ఆక్స్ఫర్డ్ మహిళా జూనియర్ కళాశాల, నాగార్జున జూనియర్ కళాశాల, గురుస్తాన్ జూనియర్ కళాశాల ,శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలను పరిశీలించి ప్రాక్టికలు జరుగు విధానం మీద సంతృప్తి వ్యక్తపరిచారు. ఆయా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు ప్రయోగాలు జరిగే విధానమును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల యొక్క చీఫ్ సూపర్డెంట్ లను ఇదే విధముగా జరగబోవు థియరీ పరీక్షలను కూడా విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఆర్ ఐ ఓ వరప్రసాద రావు మాట్లాడుతూ జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలను ఇంటర్మీడియట్ బోర్డు నియమ నిబంధనలను అనుసరించి నిర్వహిస్తున్నామని, ఎక్కడ నిర్లక్ష్యం తెలుత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని , అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని, అవసరమైన చోట ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తున్నామని నేను గాని మా జిల్లా పరీక్షల కమిటీ అన్ని జాగ్రత్తలు తీసుకొన్నామని తెలియజేశారు.

## పాలుట్ల గ్రామ ప్రజల జీవితాల్లో

# వెలుగు నింపిన కూటమి ప్రభుత్వం

## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**ఆర్ సి ఇంచార్జియర్రగొండపాలెం పెన్ పవర్ 7**

రాష్ట్రంలోని గిరిజన, చెంచు తండాలకు సోలార్ విద్యుత్ సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.శుక్రవారం రాత్రి ఎర్రగొండ పాలెం నియోజకవర్గ పరిధిలోని పాలుట్ల గ్రామంలో 3కోట్ల రూపాయల వ్యయముతో అప్ గ్రిడ్ సోలార్ హోమ్ లైటింగ్ సిస్టమ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని పాలుట్ల పంచాయతీలో ప్రజలు చీకటిలో నివాసం ఉంటున్నారన్న విషయం తెలుసుకున్నాన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి గిరిజన తండాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించడానికి అంగీకరించారన్నారు.ప్రభుత్వం ఒక్కొక్క గృహానికి 50 వేల రూపాయలు చొప్పున612 కుటుంబాలకు 3కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇదే మాదిరిగా రాష్ట్రంలో అన్ని తండాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు. పాలుట్ల గ్రామంలో3వేల ఎకరాల భూములు ఉన్నాయని ఆయిల్ ఇంజన్లు ద్వారా వ్యవసాయ చేయడం చాలా ఖర్చులు పెరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎర్రగొండపాలెం నుండి పాలుట్ల కు రహదారి నిర్మిచడానికి సాధ్యాసాధ్యలపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్ఛార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ పాలుట్ల గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ళుగా చీకటిలో నివసిస్తున్నారన్నాను.పాలుట్ల గ్రామ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.పాలుట్ల గ్రామంలో 3కోట్ల రూపాయలతో ప్రతి ఇంటికి సోలార్ హోమ్ లైటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు.పాలుట్ల గ్రామంలో మరో 100 గృహాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని మంత్రి ని కోరారు. పాలుట్ల గ్రామంలో వ్యవసాయ బావులకు సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రాజబాబు,మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామి రెడ్డి,ట్రాన్స్ కో ఎస్.ఇ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలి -దద్దాల

**-వార్డు కమిటీలు చాలా ముఖ్యం -పార్టీకి పనిచేసే వారినే ఎంచుకోవాలి.**

**-జగనన్న 2.0" పాలనలో కార్యకర్తలకే పెద్దపీట.**



**పామూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 7**

గ్రౌండ్ లెవెల్ నుండి వైఎస్సార్‌సీపీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా వైసిపి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో కనిగిరి మున్సిపాలిటీలోని వార్డుల కమిటీల నియామకం సందర్భంగా పట్టణ నాయకులు, కార్యకర్తలతో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా స్టేట్ జనరల్ జాయింట్ సెక్రటరీ పాలడుగు రాజీవ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వార్డు కమిటీలలో మంచి సర్వీస్చేసే అందరికీ అందుబాటులో ఉంటూ, అండగా ఉండే వారిని నియమిస్తే ఆ వార్డుల్లో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. మనం ఏమి చేశామో ప్రజలకు చెప్పుకునేలా ఉండాలన్నారు. మళ్ళీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా మరియు కనిగిరిలో పార్టీ గెలుపు కొరకు అందరూ అహర్నిశలు కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటామని, అధికారంలోకి వచ్చిన వెంటనే "జగనన్న 2.0" పాలనలో సంక్షేమంతో పాటు కార్యకర్తలకే పెద్దపీట వేస్తామని దద్దాల భరోసా కల్పించారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి లో హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసగించారని ఆయన విమర్శించారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే లు, ఎంపీ లు మరియు ప్రశ్నించిన వారి మీద తప్పుడు కేసులు పెడుతూ, డైవర్షన్ పాలిటిక్స్ తో కాలయాపన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎల్లకాలం మీ ఆటలు సాగవని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తు పెట్టుకోవాలని దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఈ సమావేశంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు, పులి శాంతి, రాచపూడి మాణిక్యరావు, మాదాల సుబ్బారావు, షేక్ ఖాజా మొహిద్దిన్, యర్రబల్లి దేవరాజ్, అయిమల్ల నాగమణి, రామనబోయిన శ్రీనివాసులు, నక్క రామకృష్ణ, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,కంటూ గురవయ్య, షేక్ పోలిచర్ల రహీం భాష, షేక్ ఖాసింవలి,బచ్చు వెంగళరావు గుప్తా, పాపసాని కృష్ణారెడ్డి, కోలగాని సుబ్బయ్య, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, మూలే యోగి రెడ్డి, షేక్ రెహమాన్, కన్నేటి సుబ్బారెడ్డి, షేక్ మీరావలి, దర్శి ఫణి కుమార్, చింతలపూడి చెంచులు, దేవకి రంగ సత్యవతి, షేక్ సకీల, మద్దిసెట్టి భారతీ, లక్ష్మి వేముల రేష్మ,రాపూరి మురళి, కాసుల బాలగురవయ్య, ఎర్రబెల్లి సౌరీలు, యర్రబెల్లి ఆందోని, పాపసాని శ్రీనివాసుల రెడ్డి,పాపసాని చంద్ర మౌలేశ్వర్ రెడ్డి, బాపట్ల కొండలరావు, బొట్టు శ్రీను, బత్తుల ఏడుకొండలు, ఏకుల వెంకటసుబ్బారెడ్డి, చీమలదిన్నె శివ, తమ్మినేని వెంకటరెడ్డి, తమ్మనేని కొండారెడ్డి, తమ్మినేని ఉమాశంకర్ రెడ్డి, పైడాల వెంకట మోహన్ రెడ్డి,చీమలదిన్నె రమేష్, సంగటి మహేందర్ రెడ్డి, పాలువాది జగదీశ్, పాటిబండ్ల మిఖాయేల్, తమ్మనేని రమణారెడ్డి, ముద్దా పౌలు, మోర సుబ్బారెడ్డి, మారం రెడ్డి తిరుపతిరెడ్డి, బందారు బాలయ్య, షేక్ ఖాదర్ జిలాని, షేక్ నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి కేంద్ర పథకాల నిధులు - ఎంపీ మాగుంట






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 07**

కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను సమర్థంగా వినియోగిస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రంగానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సూచించారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. శనివారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన దిశా కమిటీ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి కేంద్ర పథకాల అమలులో పురోగతిని ఆయన సమీక్షించారు. డ్వామా, డి.ఆర్.డి.ఏ, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయ, విద్యుత్, పరిశ్రమలు, పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్, చేనేత - జౌళి, మత్స్య, ఐ సి డి ఎస్, విద్యాశాఖల ద్వారా అమలు అవుతున్న పథకాలకు కేటాయించిన నిధులు, వాటిని ఖర్చు చేస్తున్న విధానంపై ఆయన ఆరా తీశారు. జాతీయ రహదాల ప్రాధికార సంస్థ, రైల్వే, బిఎస్ఎన్ఎల్ ప్రాజెక్టుల అమలులో జరుగుతున్న అడ్డంకుల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసేలా పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. వాటికి సంబంధించిన బిల్లులను కూడా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఎంపీ స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా యంత్రాంగం తన దృష్టికి తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తానని ఆయన చెప్పారు. కాగా ఆయా శాఖలు అమలు చేస్తున్న పథకాలు,చేపట్టిన ప్రాజెక్టుల్లో పురోగతిని, గత సమావేశంలో ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికను సంబంధిత అధికారులు ఈ సమావేశంలో వివరించారు. జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లే క్రమంలో అధికార యంత్రానికి ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో వెన్నుదన్నుగా ఉంటారని ఈ సందర్భంగా ఎంపీ స్పష్టం చేశారు. తమ ప్రాంతంలోని సమస్యలను పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు కూడా ప్రస్తావించారు. మేయర్ మాట్లాడుతూ డికెటి భూములు కొనుగోలు చేసిన వారికి కూడా ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒంగోలు నగరంలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఐసిడిఎస్, విద్యాశాఖపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ఇళ్ల మంజూరులో, జాతీయ రహదారులు, రైల్వే, ఇతర కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు భూసేకరణలో పురోగతి ఉండేలా చూస్తానన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ బి.చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, దిశా కమిటీ గౌరవ సభ్యులు కొర్రపాటి శ్రీనివాసరావు, ముదావత్ సూర్య నాయక్, బద్దిపూడి మార్క్, దొడ్డా పార్వతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కిమ్స్‌లో క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం



**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 07**

చేప ముల్లు మింగిన 65 సంవత్సరాలు వయస్సు గల మహిళ శ్వాస తీసుకోవడం, ఆహారం మింగడం లో ఇబ్బంది పడుతూ, గొంతు భాగంలో తీవ్రమైన వాపు, ఇన్ఫెక్షన్ తో కిమ్స్ హాస్పిటల్ లో వైద్య చికిత్స కి హుటాహుటిగా తరలించారు. వైద్య పరీక్షల్లో ఆమెకు సబ్‌మెంటల్, కుడి సబ్‌మ్యాండిబ్యులర్ ప్రాంతాల్లో వాపు, గట్టితనం (ఇండ్యూరేషన్) ఉన్నట్లు గుర్తించారు. వైద్య బృందం నిర్వహించిన సిఇసిటి స్కాన్‌లో నాలుక అడుగు భాగంలోని లోతైన కండరాల్లో చేప ముల్లు ఇరుక్కుని అబ్సెస్ ఏర్పడినట్లు గుర్తించారు. వెంటనే వైద్య బృందం నెక్ ఎక్స్‌ప్లోరేషన్ శస్త్రచికిత్స నిర్వహించి అబ్సెస్‌ను డ్రెయిన్ చేసి చేప ముల్లును విజయవంతంగా తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం రోగిని శుక్రవారం ఎక్స్‌ట్యూబేషన్ చేయగా, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను డా. కార్తీక్ కొనగళ్ళ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే, కేసును సురక్షితంగా నిర్వహించడంలో అనస్థీషియా విభాగం కీలక పాత్ర పోషించింది. ఇంత క్లిష్టమైన కేసును విజయవంతంగా నిర్వహించినందుకు డా. అజయ్, అంకితభావంతో పనిచేసిన అనస్థీషియా టీమ్‌కు కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.

# తెలుగుదేశ సమావేశంలో పాల్గొన్న పొదిలి నాయకులు






**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 7**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సమావేశంలో పొదిలికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. మంగళగిరిలో జరిగిన తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పాల్గొని నాయకులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు గునుపూడి భాస్కర్, మాజీ ఎంపిటిసి గునుపూడి మాధవి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, షేక్ రసూల్ మహమ్మద్, మీగడ ఓబుల్ రెడ్డి తోపాటు పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.

# వాహనాలకు జరిమానా సూచిక బోర్డును ఏర్పాటు చేసిన కొమరోలు ఎస్సై నాగరాజు

## నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వాహనదారులకు భారీ జరిమానాలు జైలు శిక్ష తప్పవు






**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 7**

మార్కాపురం జిల్లా ఎస్ పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కొమరోలు ఎస్సై నాగరాజు కొమరోలు లోని నాలుగు రోడ్ల కూడలిలో నిబంధనలు పాటించని వాహనదారులకు విధించే జరిమానాల సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. పోలీసుల నిబంధనలను పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వాహనదారులకు సూచిక బోర్డులో చూపించిన విధంగా జరిమానాలు విధిస్తామని ఎస్సై నాగరాజు తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహనదారులకు భారీ జరిమానా తో పాటు జైలు శిక్ష పడుతుందని ఆయన హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడిపే వారికి భారీ జరిమానా, జైలు శిక్ష పడుతుందని ఆయన చెప్పారు .హెల్మెట్ లేకపోవడం ,కారు డ్రైవర్ సీట్ బెల్ట్ పెట్టుకోవడం ,రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ సరిగా లేకపోవడం, త్రిబుల్ రైడింగ్ తదితర అంశాలపై విధించే జరిమానాల వివరాలను సూచిక బోర్డులో డిస్ప్లే చేశామని ఆయన పేర్కొన్నారు .నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు జరిమానా తప్పదని ఎస్ఐ నాగరాజు వాహనదారులకు హెచ్చరించారు. అందువల్ల వాహనదారులు పోలీసుల నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని ఆయన తెలిపారు.

# పాఠశాలల అభివృద్ధి కి దాతల సహకారం తీసుకోవాలి

## పాఠశాలలకు సహకరించిన దాతలకు ప్రధానమంత్రి ప్రశంసా పత్రాలు.

## కొమరోలు లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి కార్యక్రమపై నిర్వహించిన శిక్షణా తరగతులు.

## వివరాలు వెల్లడించిన కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం.

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 7.**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం తీసుకోవాలని కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకట్రత్నం ప్రధానోపాధ్యాయులను కోరారు.కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని సమావేశపు హాలులో శనివారం మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ,మండల పరిషత్ ,ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాంజలి కార్యక్రమం పై ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు .శిక్షణ తరగతులకు ఎంఈఓ2 వెంకటరత్నం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, పాఠశాలల అభివృద్ధి కేవలం ప్రభుత్వ నిధులతో మాత్రమే జరగదని అందువల్ల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలలల్లో మౌలిక సదుపాయాలు కల్పించుకునేందుకు దాతల సహకారం కూడా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలిపారు. తమ పాఠశాలలో అవసరమైన వస్తు సామాగ్రి వివరాలను విద్యాంజలి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు .సదరు వివరాలను గమనించిన దాతలు ఆ పాఠశాలలకు అవసరమైన వస్తు సామాగ్రిని అందించేందుకు సుముఖత వ్యక్తం చేస్తూ వారి వివరాలను విద్యాంజలి యాప్ లో అప్లోడ్ చేస్తారని, ఆ మేరకు వారిని గుర్తించి వారి సహకారం పొందాలని, అంతేగాక పాఠశాలలకు సహకారం అందించిన దాతల వివరాలను విద్యాంజలి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. దీనితో దాతల



సేవలను గమనించిన కేంద్ర ప్రభుత్వం దాతలకు ప్రధానమంత్రి ప్రశంసా పత్రాలను మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. ఇక పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని, విద్యార్థులను తమ కన్న బిడ్డల వల్లే చూస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆయన కోరారు .రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని,మధ్యాహ్న భోజనం కుకింగ్ ఏజెన్సీలకు సూచనలు సలహాలు ఇస్తూ మధ్యాహ్నం భోజనం పంపిణీని



పర్యవేక్షిస్తూ ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు అందిస్తున్న కోడిగుడ్ల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మురిగిపోయిన, చెడిపోయిన పగిలిపోయిన కోడిగుడ్లను కుకింగ్ ఏజెన్సీలు వినియోగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు, శిక్షణ తరగతులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శివనాగేశ్వరరావు అధ్యక్షులు వహించగా, అల్లినగరం జిల్లా పరిషత్ హై స్కూల్ హిందీ ఉపాధ్యాయులు మొర్రి పిచ్చయ్య రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించి విద్యాంజలి కార్యక్రమం పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఆ కార్యక్రమంలో అల్లినగరం ,రాజుపాలెం, తాటిచెర్ల మోటు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు మామిడి పద్మజ, జీవి చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి తోపాటు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కొమరోలు సిఆర్పి కే. పుల్లయ్య ,పలువురు దాతలు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో అపస్మారక స్థితిలో ఉన్న ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డిని తన వాహనంలో ఆసుపత్రికి తరలించిన వెంకటేశ్వర్లు యాదవ్.

## వెంకటేశ్వర్లు యాదవ్‌కు పలువురి అభినందనలు.



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 7**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృత్యుతో పోరాడుతున్న ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డిని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , అమ్మ ఫౌండేషన్ వ్యవస్థకు అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్ గుర్తించి తన వాహనంలో గిద్దలూరు ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్న సంఘటన శనివారం దద్దవాడ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే... రాచర్ల మండలం అన్నం పల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి అనే ప్రధానోపాధ్యాయుడు కొమరోలు మండలం అలసందల పల్లె పాఠశాలలో పనిచేస్తున్నారు. రోజు వలె నాగిరెడ్డి తన ద్విచక్ర వాహనంపై శనివారం ఉదయం అలసందలపల్లె పాఠశాలకు వెళుతుండగా, దద్దవాడ సమీపంలో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం నాగిరెడ్డి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నది .ఆ ప్రమాదంలో నాగిరెడ్డి తలకు, కాళ్లు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి.అయితే ఆ సంఘటన చూసిన పలువురు వాహనదారులు నాగిరెడ్డిని పట్టించుకోకుండా వెళ్లిపోయారు .కాగా కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని హసనాపురం గ్రామానికి చెందిన కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తన కారులో గిద్దలూరు వెళుతుండగా, మార్గమధ్యలోని దద్దవాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనలు చూశారు. తీవ్ర రక్తస్రావమై అపస్మారక స్థితిలో మృత్యుతో పోరాడుతున్న నాగిరెడ్డిని గమనించి వెంటనే తన వాహనం ఆపి గాయపడిన నాగిరెడ్డిని ఇతరుల సహాయంతో తన వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు . రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డిని తన వాహనంలో గిద్దలూరు ఆసుపత్రికి తరలించి నాగిరెడ్డి ప్రాణాలను కాపాడిన బోనేని వెంకటేశ్వర్లు యాదవును క్షతగాత్రుడు నాగిరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు బంధువులు ధన్యవాదాలు తెలిపారు . తీవ్రంగా గాయపడిన నాగిరెడ్డిని సకాలంలో ఆసుపత్రిని తరలించడం వలన నాగిరెడ్డి ప్రాణాపాయం నుంచి బయటపడగలిగారని ఆసుపత్రి డాక్టర్లు చెప్పినట్లుగా వారు చెప్పారు. కాగా మానవత్వం చాటుకుని ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డి ప్రాణాలు కాపాడిన వెంకటేశ్వర్లు యాదవును గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి ,గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు ,కొమరోలు ఎస్సై నాగరాజు తో పాటు పలువురు అభినందించారు.

# బాల కార్మికులతో పనులు చేయించడం చట్టరీత్యా నేరం

## అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ భూపాల్ స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 7**

బాల కార్మికులతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ భూపాల్ చెప్పారు. శనివారం నాడు పొదిలి పట్టణంలోని హోటల్లు, రెస్టారెంట్లు, వివిధ వ్యాపార సంస్థలను ఆయన ఆకస్మిక తనిఖీ జరిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా ఆయన హోటల్లు, రెస్టారెంట్లతో పాటు వివిధ వ్యాపార సంస్థల్లో చిన్న పిల్లలు పనులు చేస్తున్నారా అనే విషయంపై పరిశీలించడంతోపాటు ఆరా తీశారు. 14 ఏళ్లలోపు పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వ్యాపార సంస్థలకు చెందిన యజమానులు బాల కార్మికుల తో పనులు చేయించుకోవద్దని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ భూపాల్ సూచించారు. బాల కార్మిక రహిత సమాజం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు.

# ఫిబ్రవరి 12 సమ్మెకు గుడ్లూరు సీపీఎం సంపూర్ణ మద్దతు

## సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 07**

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 12 న జరిగే సమ్మెకు సీపీఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సీపీఎం నాయకులు జీ.వెంకటేశ్వర్లు అన్నారు. గుడ్లూరులో సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల రక్తతర్పణతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి, 4 లేబర్ కోడ్లను విధించి, కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా చేసిందని, కేంద్ర ప్రభుత్వంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఏండ్ల తరబడి, అంగన్వాడీ, ఆశ, వివోఏ, వీఆర్ఏ, మధ్యాహ్న భోజన కార్మికులను స్కీం వర్కర్ల చేత వెట్టి చాకిరి చేయించుకుంటూ, వారినీ గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా చేయకుండా, ఆకలి చావులకు గురి చేయడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రభుత్వ చర్యను దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం కార్పొరేట్లకు ఫలహారాలు పంచి పెడుతూ, కార్మికులకు కర్షకులకు మొండి చేయి చూపిస్తుందన్నారు. 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులను ఆశాలను, అంగన్వాడీలను, వీఆర్ఏలను, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం నెలకు



రూ:30,000 ఇవ్వాలని, ఉపాధిలో మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పాత పద్ధతిని కొనసాగిస్తూ,విబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకై, కార్మికులు కర్షకులు జరిపే , న్యాయమైన సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. ఫిబ్రవరి 12న, కార్మికులు తన విధులకు వెళ్లకుండా సమ్మె చేసి, మండల కేంద్రాల్లో జరిగే ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోస్టర్లు ఆవిష్కరించిన వారిలో సీపీఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు, గుడ్లూరు శాఖ కార్యదర్శి కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, సుంకర విజయలక్ష్మి, సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.సుభాన్, కొప్పోలు నారాయణ, నాగరాజు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు ఐద్వా మద్దతు



**పామూరు,పెన్ పవర్ ఫిబ్రవరి 7**

ఈనెల 12 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెకు ఐద్వా మద్దతు ఉంటుందని జిల్లా నాయకురాలు సయ్యద్ షమీ అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్లో కరపత్రం విడుదల చేసి సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు యస్ డి షమ్మి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షేక్. మస్తానమ్మ, కె ధనలక్ష్మి , నాయకులు షేక్ మదారమ్మ, సయ్యద్ ఖాధరున్నీస్సా, కె.అంకమ్మ, సయ్యద్. రమీజా పాల్గొన్నారు.

# విద్యాధర్ పుట్టినరోజున చిన్నారులకు విద్యాసామాగ్రి పంపిణీ



**ఉలవపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 07:**

మండలంలోని వీరేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దోనెంపూడి నరసింహ తమ్ముడు కుమారుడైన విద్యాధర్ పుట్టినరోజును పురస్కరించుకుని ఎస్టీ కాలనీలో ఉన్న యూపీ స్కూల్ మరియు అంగన్వాడీ సెంటర్ లోని చిన్నారులకు అవసరమైన విద్యాసామాగ్రి పలకలు, పెన్నులతో పాటు కిడ్స్ టాయిస్ ను కూడా పంపిణీ చేశారు. పడమర సంఘం ఎస్టీ కాలనీలో ఉన్న యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులుకు, అంగన్వాడీ కేంద్రంలో అక్కడి టీచర్ కు ఈ విద్యాసామాగ్రిని అందజేశారు. వృధా ఖర్చులు చేయకుండా అవసరమైన నిరుపేద చిన్నారులకు వారి అవసరాల నిమిత్తం ఏదోఒకరూపంలో ఎంతో కొంత సహాయం చేయాలనిగతంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పినమాటలను ఆదర్శంగా తీసుకొని పుట్టినరోజు వేడుకలకు బదులు ఇలా ఎస్టీ కాలనీలో ఉన్న పాఠశాల చిన్నారులకు ఈ విద్యాసామాగ్రి, కిడ్స్ టాయిస్ అందించడం జరిగినదని టీడీపీ నాయకులు నరసింహ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది దాతకు ధన్యవాదాలు తెలియజేస్తూ, చిన్నారి విద్యాధర్ కు ఆశీస్సులు అందజేశారు.

# సమ్మె నోటీసు చేస్తున్న ఆర్టీసీ ముఠా కార్మికులు

## దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలని వినతి.

**పామూరు,పెన్ పవర్,ఫిబ్రవరి 7**

ఈనెల 21 వ తేదీన జరుగు సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ఆర్టిసి ముఠా కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల ఐక్యంగా ఉండాలని ఈ నెల 12 వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ పిచ్చి రెడ్డి, షేక్ ఇమామ్ హుస్సేన్, షేక్ బాషా, పొదిలి రవి, మస్తాన్, ఏ శీను, పాల్గొన్నారు.



# బాల్యవివాహాలు చేయటం నేరం

## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 7**

ఏ పి స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు బాల్య వివాహముల నిర్మూలన గురించి జరుగుతున్న వంద రోజులు అవగాహన కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మహిళా, శిశు సంక్షేమ శాఖ సహకారంతో గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం సమావేశం హాల్ శనివారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ మాట్లాడుతూ పేదరికంలో బాల్య వివాహములు జరుగుతున్నాయని, గ్రామాధికారుల సహకారంతో వీటిని నిరోధించాలని దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి పశ్చిమ ప్రకాశం లోని గ్రామాలలో అట్టడుగు పేద ప్రజలు



అవలంబిస్తున్న ఈ మహమ్మారిని మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సహకారంతో తరిమి కొట్టాలని, వివాహములు చేస్తున్న పాస్టర్లు, క్వాజీలు, పురోహితులు తప్పనిసరిగా వివాహము చేయబడుతున్న యువతీ, యువకుల వయస్సుకు సంబంధించి సరియైన ధ్రువీకరణ పత్రమును తీసుకోవాలని తెలియజేశారు. బాల్య వివాహముల వలన శారీరక, మానసిక ఎదుగుదల లేక ఆడపిల్లలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.బాల్య వివాహముల నిరోధక చట్టం ప్రకారం , బాల్య వివాహం జరిగినచో రెండు సంవత్సరముల జైలు శిక్ష ,ఒక లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందన్నారు. పాఠశాలలో నమోదు అయిన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోవచ్చు అన్నారు. ప్రస్తుత సమాజంలో భార్యాభర్తల వివాదాల కేసులు ఎక్కువగా నమోదు అవుతున్న కారణంగా, అన్ని జాగ్రత్తలు తీసుకొని ఆడపిల్లలకు 18 సంవత్సరములు నిండిన తర్వాత మగ పిల్లలకు 21 సంవత్సరముల నిండిన తర్వాత మాత్రమే వివాహములు చేయవచ్చున్నారు .స్త్రీ, శిశు సంక్షేమ శాఖ , ప్రతి మారుమూల పల్లెల్లోనూ అందుబాటులో ఉంటారు కనుక వారు బాల్య వివాహముల నివారణలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. వివాహములు జరిపించే గిద్దలూరు ,రాచర్ల , కొమరోలు మండలాలకు చెందిన పలువురు పాస్టర్లు ,క్వాజీలు, పురోహితులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎంపీడీవో కె. సీతారామారావు ,సిఐ కె. సురేష్, జాయింట్ సబ్ రిజిస్టర్ ఐజాక్, సిడిపిఓ కె. మహిత, ప్యానెల్ న్యాయవాది కె.రవి ప్రకాష్ బాబు, న్యాయవాదులు డి. సిద్దయ్య, కె.పోలయ్య, జి. భాస్కరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్లు బి. జ్యోతి, వసంతకుమారి ,పారా లీగల్ వాలంటర్ అద్దంకి. మధుసూధనరావు , అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాంజలి 2.0 పై శిక్షణ కార్యక్రమం



**దొనకొండ ఫిబ్రవరి 7 పెన్ పవర్**

మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం విద్యాంజలి 2.0 కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఎన్ సాంబశివరావు మరియు మండల విద్యాశాఖ అధికారి 2 షేక్ అమీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ భారత ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ ప్రారంభించిన విద్యాంజలి 2.0 గురించి వినూత్న స్వచ్ఛంద కార్యక్రమం గురించి వివరించారు. మండల విద్యాశాఖ అధికారి ఎస్.కె అమీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సమాజం మరియు వాలంటీర్స్, స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యం ద్వారా ఇచ్చే నైపుణ్యతను మెరుగు పరసటముతో పాటు పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడంతో విద్యాంజలి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా ఎస్.కె అమీర్ మండల విద్యాశాఖ అధికారి 2, యాడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గుడిమెట్ల కోటయ్య, తెల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి లీలా కుమారి, తెల్లబాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గుమ్మ నారాయణ వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి రామాంజనేయులు మరియు మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ ను, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ గ్రీవెన్స్‌లో పాల్గొన్నా ఎమ్మెల్యే కందుల





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 7**

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ చిరంజీవి అధ్యక్షతన స్పెషల్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ స్పెషల్ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మండల వ్యాప్తంగా పలువురు పలు భూ సమస్యలపై, పింఛన్ సమస్యలపై పలు రకాల సమస్యలను తెలియజేస్తూ ఎమ్మెల్యేకు అర్జీలు అందజేశారు. స్పెషల్ గ్రీవెన్స్ డేకు అధికంగా భూ సమస్యలపై అర్జీలు వచ్చాయని వాటిని న్యాయబద్ధంగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ చిరంజీవి, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులతో పాటు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షవర్ల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 7**

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు హక్కుగా సంక్రమించి ఇప్పటికే మంజూరుకాబడిన వివిధ రకాల ఆర్థిక ప్రయోజనాలు దాదాపు 35 వేల కోట్లకు చేరిన సంగతి తెలిసిందే. ఇంకనూ, మంజూరు కావలసిన వేతన సవరణ, 4 విడతల డి.ఎ., సరెండర్ లీవ్లు తదితర ప్రయోజనాలు, వాటి అంచనా మరికొన్ని వేలకోట్లు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇన్ని వేల కోట్ల రూపాయల చెల్లింపు ప్రభుత్వానికి అసాధ్యంగా మారిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ పరిష్కార మార్గంగా మన సంఘం "బాకీకి భూమి" అనే ప్రతిపాదనను అటు ప్రభుత్వానికి నివేదించి, ఇటు "రండి- టీ తాగుతూ మాట్లాడుకుందాం" అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల దగ్గరకు తీసుకువెళ్ళిన విషయం మీ అందరికీ తెలిసిందే. ప్రభుత్వం నుండి ఎటువంటి నిర్దిష్టమైన స్పందన అధికారికంగా లేనందువ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో పేరుకుపోయిన బకాయిల చెల్లింపు విషయంలో తీవ్ర ఆవేదన వెలకొనియున్నది. మరోప్రక్క వందిమాగదులుగా తయారయిన భజన సంఘాలు ప్రభుత్వంతో చర్చించేసాం.... వేల కోట్ల బకాయిల చెల్లింపులు అయిపోయాయి.... వరాల జల్లులు కురిసిపోయాయి.... అంటూ యధావిధిగా తమ భజన కొనసాగిస్తున్నారు. ఈ పరిస్థితిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లుకు తీవ్ర గందరగోళం, అయోమయం నెలకొని ఉన్నది. ఈ శతభిషలకు తావు లేకుండా ఎప్పటిలాగే "భజనతో కాదు బాధ్యతతో పార్టీలతో కాదు ప్రభుత్వంతో " అన్న మన సంఘ మూలసూత్రాన్ని అనుసరించి యావత్తు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షవర్ల పక్షాన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించదలచాం అందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్ర బడ్జెట్ సమావేశాల తేదీలను రాష్ట్రమంత్రిమండలి నిన్న ఖరారుచేసిన నేపథ్యంలో, ఉద్యోగులకు ఇప్పటికే మంజూరు చేసి పెండింగ్లో ఉన్న బకాయిలు, అలాగే



మంజూరుచేయవలసిన ఆర్థిక ప్రయోజనాలు సిట్టింగ్ లేదా విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో పి.ఆర్.సి. కమీషన్ ఏర్పాటు, నాలుగు విడతల డి.ఎలు, మధ్యంతర భృతి మొదలగు అంశాలు 2026-2027 ఆర్థిక సంవత్సరానికి ఫిబ్రవరి 14వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్లో నిర్దిష్టమైన కేటాయింపులు చూపాలి లేదా ప్రత్యామ్నాయ పరిష్కారంపై ప్రభుత్వం తమ విధాన ప్రకటనను బడ్జెట్ ద్వారా తెలియపరచాలి అని డిమాండ్ చేయదలిచాము. ఈ సందర్భంగా సదరు వినతిపత్రం ప్రకాశం జిల్లా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వై పి రంగయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు విజయ భాస్కర్ రెడ్డి. వెంకట్రామయ్య. శ్రీరామ. అజయ్ కుమార్ .పిడతల శ్రీనివాసులు రెడ్డి ఖాదర్ భాషా, ఆర్ ఐ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగిరెడ్డిపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 7**



కొమరోలు మండలం తాటి చెర్ల మోటు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి ఈనెల 8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. మండలంలో ఆర్డీఎస్ ఎస్ పథకం ద్వారా అమలు జరుగుతున్న కొత్త లైన్లు ఏర్పాట్లలో భాగంగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఈ నెల 8వ తేదీన కొత్త లైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు .ఆ కారణంగా ఆ గ్రామానికి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. కావున ఆ గ్రామానికి చెందిన విద్యుత్ వినియోగదారులు సహకరించాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య



**సి ఎస్ పురం, పెన్‌పవర్ ఫిబ్రవరి 7**

మండలంలోని కోవిలంపాడు, అనికాలపల్లి పంచాయితీలలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాలని సూచించారు.హరిత రాయబారులు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి, తడి చెత్త-పొడి చెత్తను వేరువేరుగా విభజించి డంపింగ్ యార్డుకు తరలించాలని ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సీఆర్పీల ద్వారా ఐవీఆర్ఎస్ కాల్స్ గురించి వివరించాలని, 100 శాతం ప్రజల నుంచి పాజిటివ్ స్పందన వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి దేవస్థాన కమిటీ మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ క్రమశిక్షణ తోనే విద్యార్థులకు ఉన్నత స్థాయి

### - పిడిసిసి బ్యాంకు పర్సన్ ఇంచార్జి డాక్టర్ కామేపల్లి సీతారామయ్య





43,44

**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు ఫిబ్రవరి 07**

చిన్ననాటి నుండే విద్యార్థులకు సెల్ఫ్ డిసిప్లిన్ నేర్పిస్తే వారు మంచి స్థాయికి చేరుకుంటారని పిడిసిసి బ్యాంకు పర్సన్ ఇంచార్జి డాక్టర్ కామేపల్లి సీతారామయ్య వెల్లడించారు. ఒంగోలులోని ఏ 1 ఫంక్షన్ హాలులో జరిగిన స్పార్కెల్ కిడ్స్ ఏడవ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి స్థాయిలో వారికి ఉన్నత లక్ష్యాలను తెలియజేయడం ద్వారా వాటిని చేరుకునేందుకు ఆసక్తి కనబరుస్తారని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ కలాం చెబుతున్నట్లుగా కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అనే విధంగా విద్యార్థి దశలోనే పిల్లలను ప్రోత్సహిస్తే మంచి పౌరులుగా ఎదుగుతారని డాక్టర్ సీతారామయ్య సూచించారు. అడిషనల్ డిస్టిక్ జడ్జి టి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ స్పార్కెల్ కిడ్స్ వార్షికోత్సవంలో విద్యార్థులు ప్రదర్శనలు చూస్తే తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని తెలిపారు. ఇక్కడ చదివే చిన్నారులు చాలా యాక్టివ్గా ఉన్నారని, వారికి టీచింగ్ లెర్నింగ్ నేర్పిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. తాము చదువుకునే సమయంలో ఇలాంటి సౌకర్యాలు లేవని, ప్రభుత్వ బడుల్లో చదువుకొని తల్లిదండ్రుల కోరికను నెరవేర్చమని, మీరు కూడా బాగా చదువుకొని వృద్ధిలోకి వచ్చేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇక్కడ చిన్నారులు చేసే డ్యాన్సులు చూస్తే వారి ముఖాల్లో మెరుపులు కనిపించాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న కలలను ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయని వెల్లడించారు. తల్లిదండ్రులు తమ భావజాలాన్ని పిల్లల మీద రుద్దకుండా వారి ఉన్నతకి బాటలు వేయాలని సూచించారు. ఈ వేడుకల్లో స్పార్కిల్ స్మార్ట్ అండ్ స్పార్కిల్ కిడ్స్ డైరెక్టర్ జీఎన్ఆర్ చౌదరి, ప్రిన్సిపాల్ మాధవి, పేస్ ఎన్ ఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన డాన్సులు ఎంతగానో అలరించాయి.

## వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ ఫిబ్రవరి 07**

ఒంగోలు కలెక్టరేట్ లో డా. బిఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి నుండి జూనియర్ ఇంటర్ వరకు ప్రవేశాల దరఖాస్తుల ఆహ్వానం పై రూపొందించిన వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పి రాజాబాబు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ జయ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందులను మర్యాదపూర్వకంగా కలసిన పిల్లి లక్ష్మమ్మ



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 7**

మార్కాపురం ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా పిల్లి లక్ష్మమ్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ పరిరక్షణ, ధార్మిక విలువల పరంపర, ప్రజాసేవ పట్ల నిబద్ధతకు ఇది నిదర్శనం అని ఆమె అన్నారు. రాజకీయాలకు అతీతంగా ధర్మం,సంస్కృతి,సేవ అనే లక్ష్యంతో కలిసి నడుస్తానని పిల్లి లక్ష్మమ్మ చెప్పారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా నాకు అవకాశం కల్పించిన మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, యక్కలి కాశీ విశ్వనాథ్ , అలంపల్లి శ్రీనివాసులు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సిఎం జగన్ ను కలిసిన వరుణ్ కుమార్ యాదవ్

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 7**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని చెన్నై ఎయిర్ పోర్టులో శనివారం మండల వైయస్సార్సీపీ యువ నాయకుడు మితికాల వరుణ్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరుణ్ కుమార్ మాట్లాడుతూ చెన్నై పర్యటనకు వచ్చిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి ఎయిర్ పోర్టులో తాను స్వాగతం పలికానని ఈ సందర్భంగా తెలియజేశారు.



## ఎమ్మెల్యే డా. ఉగ్రకు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన- లూనా జబీన్

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 7**

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రజా నాయకుడిగా కనిగిరి నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచిన కనిగిరి శాసన సభ్యులు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు లూనా జబీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అలుపెరగని సేవలు అందించాలని, నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ మీ సేవలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి. ఇలాగే ప్రజల మన్ననలు పొందుతూ మీ సంకల్పం కనిగిరి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయాలి, పార్టీకి, ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి లూనా జబీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# హోటల్స్.. బేకరీలపై ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారుల ఆకస్మిక తనిఖీ

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 07**

ఒంగోలు నగరంలోని పలు హోటల్స్, రెస్టారెంట్స్, బేకరీస్, స్వీట్స్ షాపులను ఫుడ్ సేఫ్టీ , లీగల్ మెట్రాలజీ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో 10 బృందాలతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో హోటల్ నిర్వాహకులు నిల్వ ఉంచిన మాంసాహారం, ముందు రోజు వండిన ఆహారము ఫ్రిడ్జ్ లలో నిల్వ ఉంచడం, కాలం చెల్లిన ఆహార పదార్థములను గుర్తించి వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. అదే విధంగా స్వీట్స్ షాపులు, బేకరీల షాపుల్లో కాలం చెల్లిన ఆహార పదార్థములు కనుగొన్నారు. తయారు తేది నిర్ణీత గడువు తేదీ లేకుండా ప్యాకేజ్ ఆహారం విక్రయిస్తున్నారని సంబంధిత అధికారులు గుర్తించారు. ఈ తనిఖీల్లో మొత్తం 21 శాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తం ఫుడ్ ల్యాబరేటర్ కి పంపించడం జరిగిందని అధికారులు తెలిపారు. సదరు నివేదిక వచ్చిన తర్వాత నిర్వాహకులపై తగు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీ లలో 50 కేజీల ఫ్రిడ్జ్ లలో నిల్వ ఉంచిన మాంసాహారం ను నాశనం చేయడం జరిగిందని తెలిపారు. సదరు నిర్వాహకలకు ఇంప్రూవ్మెంట్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, ఎక్స్పైరీ



స్టాక్ స్టీల్ ఫుడ్ (నిల్వ ఆహారము) కనుగొన్న నిర్వాహకులపై కేసులు నమోదు చేసి జిల్లా జాయింట్ కలెక్టర్ కి నివేదించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇక పై వ్యాపారులు తాము స్టోర్ రూములను నిత్యము తనిఖీలు నిర్వహించుకొని ఏ విధమైన గడువు తీరిన ఆహార పదార్థాలను తమ తయారీ కేంద్రాలలో లేకుండునట్లు జాగ్రత్తలు తీసుకొనవలసిందిగా హెచ్చరించారు. నిర్ణీత కాల వ్యవధిలో ప్రతి వ్యాపార



సంస్థ నిపుణులైన పెస్ట్ కంట్రోల్ నిర్వాహకులచే పెస్ట్ కంట్రోల్ చేయించు కొనవలసిందిగా సూచించారు. ఈ తనిఖీలలో లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ వారు 20 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో వివిధ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్స్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్, డిప్యూటీ కంట్రోలర్ అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ బృందం పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక దృష్టి



**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 07**

రోడ్డు ప్రమాదాల నివారణకు గుడ్లూరు పోలీసులు ప్రత్యేక చర్యలకు పూనుకున్నారు. దీనిలో భాగంగా 16వ నెంబరు జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న మోచర్ల గ్రామం వద్ద స్పీడ్ బ్రేకర్లకు పెయింటింగ్ ను పోలీసులు శనివారం వేయించారు. మోచర్ల గ్రామం నుండి నేషనల్ హైవే--16 ను కలిపేచోట ఉన్న అప్రోచ్ రోడ్లపై వాహనాల వేగాన్ని తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లు స్పష్టంగా కనిపించే విధంగా నలుపు, తెలుపు రంగులతో గుర్తులు వేయించడం జరిగినదని ఎస్సై వెంకట్రావు తెలిపారు. ఇది అత్యంత ప్రమాదకర ఏరియా కావడం, గతంలో పలు ప్రమాదాలు ఇదేచోట జరిగిఉండటం దృష్ట్యా మునుముందు ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఈ చర్యలు తీసుకోవడమైనదని ఎస్సై వెంకట్రావు తెలియజేశారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఆటల పట్ల కూడా ఆసక్తి చూపించాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఇమాంస



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 7**

విద్యార్థులు చదువుతోపాటు ఆటల పట్ల కూడా ఆసక్తి చూపించాలని పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస చెప్పారు. శనివారం నాడు స్థానిక ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి ఎంతైనా అవసరం అన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ మాట్లాడుతూ దేహదారుడ్డానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. అలాగే పలువురు మాట్లాడుతూ క్రీడల యొక్క ప్రాధాన్యతను, వాటి ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి సభ్యులు ముల్లా రబ్బాని, దేశం నాయకులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, తెలుగుదేశం నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి, కాటూరి శ్రీను, షేక్ ఖాసీం, ఎండి గౌస్, ఉపాధ్యాయులు బి. వి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన ముత్తుముల క్రిష్ణ కిశోర్



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 7**

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో తెలుగుదేశం నాయకులు వినుకొండ టైటస్ (61) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు "ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి ఆ గ్రామం వద్దకు వెళ్లి పార్థివ దేహం పై పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతి తెలిపారు వీరితో పాటు కడియం శేషగిరి, పందిటి రజిని బాబు, గుర్రం డానియల్ మండల , పంచాయతీ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి -ఎస్సై వి.వెంకట్రావు

**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 07**

నూతన క్రిమినల్ చట్టాలపై ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయి అవగాహన కలిగిఉండాలని స్థానిక ఎస్సై వి.వెంకట్రావు అన్నారు. మండలంలోని దారకానిపాడు గ్రామంలో నూతన చట్టాలపై స్థానిక ప్రజలకు అవగాహనను ఎస్సై కలిగించారు. ఈ నూతన చట్టాలపై అవగాహన పెంపొందించుకొని, బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై వెంకట్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల చిన్నారులు, స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలి

## వివిధ శాఖల అధికారులతో సమీక్ష -ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 7**

మార్చి 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ, బ్యాంకులు, టెలిఫోన్ డిపార్ట్మెంట్ల అధికారుల సమీక్ష సమావేశంలో గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ఆదేశించారు. తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కుంభం ఇన్స్పెక్టర్స్ కె.సురేష్, కె. మల్లికార్జున , గిద్దలూరు రూరల్ ఇన్స్పెక్టర్ జె.రామకోటయ్య, కొమరోలు, అర్ధవీడు, బెస్తవారిపేట, కంభం ఎస్సైలు నాగరాజు, ఎం. శివ నాంచారయ్య, ఎస్వీ. రవీంద్రారెడ్డి,ఏ.శివ కృష్ణారెడ్డి, రాచర్ల ఏఎస్ఐ కె. వెంకటేశ్వర్లు, గిద్దలూరు ఎక్సైజ్ ఎస్సై కె. రాజారెడ్డి, కంభం ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ జి. రంగారావు, గిద్దలూరు సబ్ జైల్ సూపర్డెంట్ యూ. లింగారెడ్డి, ఎస్బిఐ డిప్యూటీ మేనేజర్ పి. తేజస్వి రెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ బి. నాగేంద్ర నాయక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి .రామ్మోహన్, గిద్దలూరు, కంభం, కొమరోలు డిప్యూటీ తహశీల్దార్ ఏ. నాయబ్ హుస్సేన్, ఏ. శ్రీనివాసబాబు, జె. వెంకటయ్య, గిద్దలూరు జూనియర్ టెలికం ఆఫీసర్ పి. రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఈ పంట నమోదును చేయించుకోవాలి



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 7**

మండలం లోని ఎగువ చెర్లోపల్లి గ్రామం లో ఈ పంట నమోదు ను మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ కాలం లో సాగు చేసిన పంటలు అన్నిటిని గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పంట నమోదు 20. వ తేది లోపు ప్రతి ల్యాండ్ పార్సిల్ ను తనిఖీ చేసి ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే రైతు అప్ ద్వారా కూడా తన యొక్క ఫోన్ ద్వారా కూడా ఈ పంట నమోదు చేసుకోవచ్చని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు కూడా రైతు విశిష్ట నమోదు సంఖ్య ను నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతు విశిష్ట నమోదు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ పథకం నగదు జమ అవుతుందని రైతులకు తెలియజేయడం జరిగింది. కావున ఏపీ ఎఫ్ ఆర్ చేసుకొని రైతులు ఈ నెల 15 వ తేది లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ శివ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం

## - ధనిక్ భారత్ విద్యాసంస్దల డైరక్టర్ బాలలత

**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 07**

మంచి విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని ధనిక్ భారత్ విద్యాసంస్దల డైరక్టర్ బాలలత అన్నారు. ధనిక్ భారత్ విద్యాసంస్దల ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులో 9,10వ తరగతి విద్యార్దులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న బాలలత విద్యార్దులకు పరీక్షలను ఎదుర్కొనే విషయంలో మెళకువలు, వత్తడిని అధగమించే మార్గాలను వివరించారు. అనంతరం బాలలత విలేఖరులతో మాట్లాడుతూ, నేటి విద్యార్దులే రేపటి దేశ భవిష్యత్తు అని అటువంటి విద్యార్దులకు వత్తిడిలేని విద్యను అందించే లక్ష్యంతో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ధనిక్ భారత్ విద్యా సంస్దల ఆధ్వర్యంలో ఇంటర్ కళాశాల లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ధనిక్ భారత్ విద్యా సంస్దల ఆధ్వర్యంలో ఇంటర్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ఇంటర్ చాలా కీలకమని, ఇక్కడే విద్యార్థి తన లక్ష్యాలను నిర్దేశించుకుని దానికి అనుగుణంగా ముందుకు వెళతారని అన్నారు. ప్రస్తుతం అందుబాటులోనికి వచ్చిన ఏఐ, స్మార్ట్ లెర్నింగ్ వంటి ఆధునిక విద్యా బోధనా పద్దతుల ద్వారా విద్యార్థులకు వత్తడి లేకుండా విద్యా బోధన అందిచండం తమ ఉద్దేశం అన్నారు. ఆడపిల్లలకు విద్యతో పాటు స్వీయ రక్షణా విధానాలను కూడా బోధించడం జరుగుతుందన్నారు. ధనిక్ భారత్ విద్యాసంస్దల ఛైర్మన్, లాయిడ్ ఈ ఫార్మా గ్రూప్ ఛైర్మన్ విక్రమ్ నారాయణరావు ఇంకొల్లు సమీపంలోని గోనసపుడి గ్రామం నుంచి



వచ్చి ఎంతో ఉన్నత స్దాయికి ఎదిగారని, ఆయన ఒక మంచి ఆశయంతో రానున్న తరానికి మంచి విద్యను అందించే లక్ష్యంతో ఈ ధనిక్ భారత్ విద్యాసంస్దలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధనిక్ భారత్ విద్యాసంస్థల డైరెక్టర్ లు విక్రమ్ అజయ్ బాబు, కందిమల్ల సాంబశివరావు, మాంటిస్సోరి హైస్కూల్ కరస్పాండెంట్ ప్రకాష్ బాబు, ఉప్పుగుండూరు ఆక్స్ఫర్డ్ హైస్కూల్ యు. సత్యనారాయణ, జవహర్ నవోదయ విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి మహోత్సవముల ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



**త్రిపురాంతకం ఫిబ్రవరి 07 పెన్ పవర్**

శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానము త్రిపురాంతకము శివరాత్రి మహోత్సవముల ముందస్తు ఏర్పాట్లు పై అధికారుల 3వ సమన్వయ సమీక్షా సమావేశము శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అమ్మవారి దేవస్థానము నందు జాయింట్ కలెక్టర్, మార్కాపురం జిల్లా వారు, పులి శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం నాడు జరిగినది. ఈ సమావేశముకి చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ జి. శ్రీధర్ రెడ్డి సబ్ కలెక్టర్ మార్కాపురం వారు యమ్. వెంకట శివరామిరెడ్డ త్రిపురాంతకము తహశిల్దార్ విజయభాస్కర, వివిధ శాఖల అధికారులు పాల్గొనడమైనది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులకు మహాశివరాత్రి మహోత్సవముల సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు పై జాయింట్ కలెక్టర్ వారు అధికారులతో ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి తగు సూచనలు మరియు ఆదేశములు ఇవ్వడమైనది.

## స్మార్ట్ జన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో

# రోడ్ భద్రత పై అవగాహన ర్యాలీ







**సింగరాయకొండ పెన్ పవర్, ఫిబ్రవరి 7**

స్మార్ట్ జెన్ స్కూల్ యాజమాన్యం సింగరాయకొండ పోలీస్ వారి ఆధ్వర్యంలో రోడ్ భద్రత నియమాల గురించి అవగాహన కల్పించుట కొరకు ర్యాలీ నిర్వహించారు.స్థానిక ప్రజలు కూడా విద్యార్థుల నినాదాలను ఆసక్తిగా వీక్షించి రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత అనేది ఒక్క వ్యక్తి బాధ్యత మాత్రమే కాకుండా సమాజం మొత్తానికి చెందిన బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. చిన్నపిల్లల నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని,రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడమే. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందిస్తే,భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని, ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం పశ్చాత్తాపం కలిగిస్తుందని, రోడ్డు భద్రత అనేది ఒక్క పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. ఇది ప్రతి పౌరుడి బాధ్యత. హెల్మెట్ ధరించడం, సీట్బెల్ట్ పెట్టుకోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం మన జీవితాలను మనమే రక్షించుకున్నట్లే అని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాం లో స్కూల్ జిఎం హరిప్రసాద్, ప్రిన్సిపల్ లలిత రావు, డీన్ ప్రేమ్ కుమార్, స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్టాలపై అవగాహనతోనే భద్రత

## అద్దంకి సి.ఐ సుబ్బరాజు




**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 7**

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమపై జరిగే అన్యాయాలను ఎదిరించగలరని అద్దంకి సి.ఐ సుబ్బరాజు పేర్కొన్నారు. శనివారం అద్దంకి పట్టణంలోని 'వెలుగు' కార్యాలయంలో మహిళా పొదుపు సంఘాల సభ్యులకు మహిళా చట్టాలు, నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ, సమాజంలో మహిళల భద్రత కోసం ప్రభుత్వం అనేక కఠినమైన చట్టాలను తీసుకువచ్చిందని తెలిపారు. వేధింపులకు గురైనప్పుడు భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని, డయల్ 100 లేదా స్థానిక పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నూతనంగా అమలులోకి వచ్చిన క్రిమినల్ చట్టాల గురించి మహిళలకు వివరించారు. ఈ క్రమంలోనే డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం జ్యోతి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులు ఈ అవగాహనను గ్రామ స్థాయిలోని ప్రతి మహిళకు చేరవేయాలని కోరారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, పెద్ద సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# దద్దాలను కలిసిన గుంటుపల్లి నాయకులు

**పీసీపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 7**

మండలంలోని గుంటుపల్లి పంచాయతీలోని వైసీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు కనిగిరి వైసీపీ పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీకి సంబందించిన గ్రామ కమిటీల నియామకాలపై ఆయన తో పలు విషయాలు చర్చించారు. ఇంతక ముందు జరిగిన తప్పులు మళ్ళీ జరగకుండా చూడాలని అన్నారు. పార్టీ లో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని భరోసా కల్పించి, సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి దద్దాల నారాయణ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంచనీ లక్ష్మిరెడ్డి,శేసం జేమ్స్ , గవిరెడ్డి కృష్ణారెడ్డి,సాన వెంకటేశ్వర్లు,శేషం నరేష్,కాకుటూరి పురుషోత్తం,ఇల్లూరి గురుస్వామి రెడ్డి,కాకర్ల మధు,మంచాల మాలకొండయ్య,మండే మాలకొండయ్య,హనుమంతు



మల్లికార్జున, బెజవాడ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు విద్యాంజలి వరం

-డీవైఈఓ నరసింహారావు -విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దడానికే విద్యాంజలి 2

-కోర్సు డైరెక్టర్ ఎంఈఓ సుబ్బారెడ్డి -ప్రజల భాగస్వామ్యంతో వనరుల కూర్పు -ఎంఈఓ ఎంఎస్ కె శర్మ






**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 7**

పాఠశాలల్లో మౌలిక వనరులను సమకూర్చి తద్వారా విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడమే విద్యాంజలి ముఖ్య ఉద్దేశమని కందుకూరు డీవైఈఓ పి. పి నరసింహారావు అన్నారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాంజలి 2.0 కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులు, సీఆర్ఎం టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, ఎంఈఓ కె. సుబ్బారెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రజల, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధి కోసం చేపట్టిన వినూత్న పథకం విద్యాంజలి 2.0 కార్యక్రమని తెలిపారు. ఈ పథకం ద్వారా పాఠశాలలకు అవసరమైన వసతులను దాతల నుంచి సేవా కార్యక్రమాల రూపంలో ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దడానికి తోడ్పడుతుందన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రయాణాల పెంపునకు సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. దాతలు తమకు తోచిన రీతిలో పాఠశాలలకు సహకారం అందించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోర్టల్ లో తమ పాఠశాలలోని సమస్యలు నమోదు చేయాలి. పాఠశాలలో భౌతిక వనరులు, భవన నిర్మాణం, ప్రహరీగోడ, విద్యుత్ సౌకర్యం, తరగతి గది అవసరాలు, డిజిటల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, కో కరిక్యులర్ యాక్టివిటీస్, స్పోర్ట్స్ సామాగ్రి, ఆరోగ్య పరిరక్షణ కిట్లు, బోధన సామాగ్రి, కార్యాలయ అవసరాలు నెరవేర్చడం, పాఠశాల మరమ్మతులు, తదితర అవసరాలను తీర్చవచ్చునని ఆయన సూచించారు. ఎంఈఓ ఎం. నాగ కమార శర్మ మాట్లాడుతూ విద్యాంజలి 2. ా ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలల్లో మౌలిక వనరులను సమకూర్చడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్ధకంగా మారనుందని, పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, సీఆర్ఎం టీచర్లకు రిసోర్స్ పర్సన్లు ఎస్ కె షౌకతుల్లా, ఏవి రావు, పివి రమేష్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలుర, మాచవరం హైస్కూల్ హెచ్ఎం లు ఎం. నరసింహమూర్తి, కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ - 2 లో ఉద్యోగం పొందిన టీచర్‌ను అభినందించిన మంత్రి





**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 07**

ఒంగోలు ప్రాంతానికి చెందిన మొతుకూరి.రవీంద్ర బాబు గ్రూప్- 2 లో మున్సిపల్ కమిషనర్ గా ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి ని టి.నాయుడు పాలెం లో మర్యాదపూర్వకంగా కలిశారు. మొతుకూరి.రవీంద్ర బాబు నాగులుప్పల పాడు మండలం ,మద్దిరాలపాడు లో (ఎ.స్. జి .టి) టీచర్ గా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర బాబు ను అభినందించారు.వృతి జీవితంలో నిజాయితీగా, సేవ దృక్పధంతో పని చేయాలని మంత్రి చెప్పారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై కోఆర్డినేషన్ సమావేశం

డిఎస్పి కి లేఖను అందజేసిన ఈవో నరసింహ బాబు




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 7**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవ ఏర్పాట్లను సమీక్షించేందుకు ఈ నెల 10వ తేదీన కోఆర్డినేషన్ సమావేశం కనిగిరి శాసనసభ్యులు జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కోఆర్డినేషన్ సమావేశానికి సంబంధించిన లేఖను అందజేశారు.

## మాగుంటకు పొగాకు రైతుల సన్మానం



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 07**

ముడి పొగాకు పై కేంద్ర ప్రభుత్వం విధించిన సుంకాలను తగ్గించడంలో ప్రధాన భూమిక పోషించిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి రైతు సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు ఒంగోలు పర్యటనలో ఉన్న ఎంపీ ని ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలా తో సత్కరించారు. ముడీ పొగాకు పై పన్నుల భారం తగ్గించినట్లే సిగరెట్ల పై విధించిన శుంకాలను తగ్గిస్తేనే రైతులకు మేలు జరుగుతుందని రైతు ప్రతినిధులు ఎంపీకి వివరించారు. సిగరెట్లపై 40 శాతం పన్ను విధించడం వల్ల బహిరంగ మార్కెట్లోకి నకిలీ బ్రాండ్ల సిగరెట్లు వచ్చి కంపెనీలు రైతుల నుండి పొగాకు కొనుగోలుకు వెనకడుగు వేసే అవకాశం ఉందని అందువల్ల సిగరెట్లపై పన్ను భారాలను కూడా తగ్గించేలా కృషియాలని కోరారు. సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి ఆర్థిక మంత్రితో రైతుల ఇబ్బందులు తీసుకెళ్తామని ఎంపీ తెలిపారు. నియోజవర్గ పర్యటనలో ఉన్న ఎంపీ శ్రీనివాసులు రెడ్డి ని వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి సన్మానించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు వారి వారి సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ఇటీవల మరణించిన పి డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ బద్దిపూడి శంకర్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మునిసిపల్ కమిషనర్ గ్రేడ్- 3గా ఎంపికైన రేష్మ ను ఘనంగా సత్కరించిన - ఎన్డీఏ కూటమి నేతలు



**పామూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 7**

గ్రూప్--2లో సత్తా చాటిన పామూరు యువతి ఏళ్ల తరబడి చేసిన కఠిన శ్రమకు విజయ వలితం దక్కింది. తల్లి ఆశీర్వాదం, గురువు మార్గనిర్దేశం, తన అచంచల సంకల్పంతో, మార్కాపురం జిల్లా, పామూరు పట్టణంలోని అబ్దుల్ కలాం సెంటర్ కు చెందిన యువతి షేక్ రేష్మ కు దక్కిందని కూటమినేతలు అన్నారు. శనివారం మునిసిపల్ కమిషనర్ గ్రేడ్– 3గా ఎంపికైన రేష్మ ను ఎన్డీఏ కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, శ్రేయోభిలాషులు అభినందిస్తూ దృశ్యాలువతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో సత్తా చాటారు. ఇటీవల విడుదలైన గ్రూప్–2 ఫలితాల్లో మునిసిపల్ కమిషనర్ గ్రేడ్--3 పోస్టుకు ఎంపికై, పామూరు ప్రాంతానికి మాత్రమే కాకుండా మొత్తం మార్కాపురం జిల్లాకే గర్వకారణంగా నిలిచారు. రేష్మ తండ్రి ఫయాజ్, తల్లి బీబీజన్, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన రేష్మ జీవితంలో ప్రతి అడుగూ ఒక పోరాటమే ముఖ్యంగా తల్లి బీబీజన్ చూపిన ధైర్యం, త్యాగం, ప్రోత్సాహమే ఈ విజయానికి వునాదిగా నిలిచింది. కష్టాల్లోనూ వెనుకడుగు వేయకుండా చదువుకు అండగా నిలిచిన తల్లి, నేటి యువతులకు ఆదర్శంగా మారారు. చిన్ననాటి నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన రేష్మ, ఉన్నత చదువుల కోసం 2015--19 మధ్య అను యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేశారు. చదువుతోపాటు ప్రభుత్వ సేవలే లక్ష్యంగా ముందుకు సాగుతూ, పోటీ వరీక్షల వైపు దృష్టి సారించారు. విద్య వూర్తి చేసిన వెంటనే ఉద్యోగంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ, 2019 నుంచి 2023 వరకు సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించారు. అనంతరం 2023 నుంచి 2025 వరకు పెద్దారవీడు మండలంలో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్ గా సేవలందించారు. ప్రస్తుతం కూడా పెద్దారవీడులోనే జూనియర్ అసిస్టెంట్ మరియు కంప్యూటర్ అసిస్టెంట్?గా వనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు, పోటీ పరీక్షల ఒత్తిడి ఈ మూడింటిని సమన్వయం చేస్తూ ముందుకు సాగడం సవాలే అయినా, రేష్మ వెనకడుగు వేయలేదు. ఫలితంగా మొదటి ప్రయత్నంలోనే గ్రూప్–2 పరీక్షలో విజయం సాధించడం విశేషం. 2026లో గ్రూప్--2కు సెలెక్ట్ అయి మునిసిపల్ కమిషనర్ గ్రేడ్– 3 పోస్టును సాధించడం ఆమె అచంచల పట్టుదలకు నిదర్శనంగా నిలిచిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళ నాయకురాలు, గ్రామస్తులు తదితరులు



## అద్దంకి మినీ బైపాస్ నిర్మాణంలో కీలక అడుగు

వేగంగా విద్యుత్ లైన్ల ఆధునీకరణ పనులు

ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా మంత్రి గొట్టిపాటి ప్రత్యేక చొరవ



**అద్దంకి ఆర్సీ ఇంచార్జి, పెన్ పవర్, ఫిబ్రవరి 07:**

అద్దంకి పట్టణ రూపురేఖలను మార్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 'మినీ బైపాస్ రోడ్డు' పనులు మరింత వేగం పుంజుకున్నాయి. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా శనివారం కీలకమైన విద్యుత్ లైన్ల ఆధునీకరణ పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్న పాత విద్యుత్ స్తంభాలు, వైర్లను తొలగించి, వాటి స్థానంలో అత్యాధునిక ప్రమాణాలతో కూడిన నూతన స్తంభాలను ఏర్పాటు చేసే ప్రక్రియను విద్యుత్ శాఖాధికారులు చేపట్టారు. పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర మంత్రి గొట్టిపాటి. రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మినీ బైపాస్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆయన, పనుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. మంత్రి ఆదేశాల మేరకు అడ్డంకులను తొలగించేందుకు విద్యుత్ శాఖ సమన్వయంతో రంగంలోకి దిగింది.

**మెరుగైన విద్యుత్ సరఫరా**

ఈ ఆధునీకరణ పనుల వల్ల అటు రోడ్డు విస్తరణ సులభతరం కావడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని అధికారులు వెల్లడించారు. పాత వైర్ల స్థానంలో కొత్త లైన్లు వేయడం వల్ల లో-ఓల్టేజీ సమస్యలు కూడా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. నిర్మాణ పనులు వేగంగా సాగుతుండటంతో అద్దంకి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈ.ఈ మస్తాన్ రావు, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, సిబ్బంది, స్థానిక నాయకులు, రోడ్డు నిర్మాణ విభాగపు ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రకాశం బాలోత్సవం.. అకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**ఒంగోలు, పెన్ పవర్, ఫిబ్రవరి 07**

ఒంగోలు నగరంలో 'ప్రకాశం బాలోత్సవం' తృతీయ పండుగ ఘనంగా జరిగింది. నగరంలోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, డ్యాన్స్ అకాడమీలలోని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.




## నేడు ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు

బొల్లా నరసింహారావు.

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు.

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 7**




కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి 53వ జన్మదిన శుభ సందర్భంగా ఈ రోజు ఉదయం10. గంటలకు స్థానిక మండల టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్ మరియు 11గంటలకు, అనారోగ్య భారిన పడిన వ్యక్తికి ఆర్థిక సహకారం, తదుపరి12 గంటలకు మండల, పట్టణ టిడిపి మైనార్టీ విభాగల ద్వారా పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ తదితర కార్యక్రమాలు కలవు.కావున తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, శ్రేణులు, తెలుగుదేశం పార్టీ మహిళ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు కోరారు.

# ఛీ.. తూ.. ఇదీ ఒక గెలుపేనా..

## పాకిస్తాన్ జట్టును పొట్టుపొట్టు తిడుతున్న ఫ్యాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** గెలిచినా తిడతారు.. ఓడినా తిడతారు.. ఆడినా తిడతారు.. ఆడకపోయినా తిడతారు.. పాకిస్తాన్ జట్టు దుస్థితి ఇలా ఉంది. టీ 20 వరల్డ్ కప్ ఫస్ట్ డే.. గ్రూప్ ఏలో ఉన్న పాక్ జట్టు.. ఫస్ట్ మ్యాచ్ గా నెదర్లాండ్స్ టీంపై ఆడింది. పాకిస్తాన్ గెలిచింది. గెలిస్తే సంబరాలు చేసుకోవాలి కదా.. మరి తిడతారు ఏంటీ అంటారు.. అక్కడికే వస్తున్నాం.. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు 20 ఓవర్లలో 147 పరుగులు చేసింది. ఆ తర్వాత 148 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగింది పాకిస్తాన్. నెదర్లాండ్స్ జట్టు.. పిల్ల బచ్చా టీం.. క్రికెట్‌లో పిల్లకూన జట్టు.. పాకిస్తాన్ ఏమో పెద్ద పులి లెక్క ఫీలయ్యారు పాక్ ఫ్యాన్స్.. గ్రౌండ్‌లో సీన్ రివర్స్ అయ్యింది.. పాకిస్తాన్ జట్టు.. 148 పరుగుల టార్గెట్ ఛేజ్ చేయటానికి ఏకంగా 20 ఓవర్ల 3 బంతులు తీసుకుంది. అంటే జస్ట్ మూడు బంతులు మిగిలి ఉండగా.. టార్గెట్ ఛేజ్ చేసి గెలిచింది. ఇక్కడే పాకిస్తాన్ జనం.. పాక్ క్రికెట్ అభిమానులు రగిలిపోయారు..పిల్లకూన నెదర్లాండ్స్ .. 148 పరుగుల టార్గెట్ ఛేజ్ చేయటానికి 19 ఓవర్లు తీసుకోవటం ఏంటీ.. అంటే చచ్చీచెడీ.. కష్టపడి గెలవటం ఏంటీ... నెదర్లాండ్స్ బౌలర్లు అంతలా పాక్ జట్టును వణికించారా.. ఇలా అయితే మిగతా జట్లతో ఇంకేం ఆడతారు.. అంటూ తిట్టిపోస్తున్నారు పాకిస్తాన్ జనం.. ఫ్యాన్స్.. 2026లో పాకిస్తాన్ జట్టు బోణీ కొట్టింది. నెదర్లాండ్స్‌శ్రీపై 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పాక్.. నెదర్లాండ్స్ జట్టును 19.5 ఓవర్లలో 147 పరుగులకు కట్టడి చేసింది. నెదర్లాండ్స్ జట్టు ఏడు వికెట్లు నష్టపోయి పాక్ ముందు 148 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. పాకిస్తాన్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 19.3 ఓవర్లకే 148 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

పాక్ బ్యాటర్లలో ఫర్హాన్ 47 పరుగులతో రాణించాడు. ఫహీమ్ అష్రఫ్ 29 (నాటౌట్), అయూబ్ 24, బాబర్ అజమ్ 15, సల్మాన్ అఘా 12, మహ్మద్ నవాజ్ 6, షాహిద్ అఫ్రీదీ 5 (నాటౌట్)గా నిలిచారు. నెదర్లాండ్స్ బ్యాటర్లలో స్కాట్ ఎడ్వర్డ్ 37, బాస్ డి లీడే 30, మైకేల్ లెవిట్ 24, ఆర్యన్ దత్ 13 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో సల్మాన్ మీర్జాకు 3 వికెట్లు, మహ్మద్ నవాజ్ 2, అబ్రార్ అహ్మద్ 2, అయూబ్ 2, అఫ్రీదీకి ఒక వికెట్ దక్కింది. నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్ 2, పాల్ వాన్ మికరెన్‌శ్రీకు 2, వాన్ బీక్, కైల్ క్లైన్, రోలోఫ్ వాన్ డెర్ మెర్వేకు తలో వికెట్ దక్కింది.

# టీ20 వరల్డ్ కప్: రాణించిన హెట్మెయర్... విండీస్ 20 ఓవర్లలో 182-5

**టీ20 వరల్డ్ కప్ లో వెస్టిండీస్ వర్సెస్ స్కాట్లాండ్**


**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న స్కాట్లాండ్**

**20 ఓవర్లలో 5 వికెట్లకు 182 పరుగులు చేసిన వెస్టిండీస్**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా స్కాట్లాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు భారీ స్కోరు సాధించింది. మిడిలార్డర్ బ్యాటర్ షిమ్రోన్ హెట్మెయర్ (64) హాఫ్ సెంచరీతో చెలరేగడంతో, నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. ఫలితంగా స్కాట్లాండ్ ముందు 183 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన స్కాట్లాండ్ కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్‌కు ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (35), షాయ్ హోప్ (19) ఓ మోస్తరు ఆరంభాన్ని ఇచ్చారు. అయితే, ఆ తర్వాత షిమ్రోన్ హెట్మెయర్ స్కాట్లాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 36 బంతుల్లో 2 ఫోర్లు, 6 భారీ సిక్సర్లతో 64 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి రోవ్‌మన్ పావెల్ (24), షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్ (26) కూడా వేగంగా ఆడి తమ వంతు సహకారం అందించారు.స్కాట్లాండ్ బౌలర్లలో బ్రాడ్ కర్రీ అద్భుతంగా బౌలింగ్ చేసి, 4 ఓవర్లలో కేవలం 23 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. సఫ్యాన్ షరీఫ్, మైఖేల్ లీస్క్, డేవిడ్‌సన్ తలో వికెట్ తీశారు.అనంతరం 183 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ ఆరంభంలోనే వికెట్ కోల్పోయింది. తాజా సమాచారం అందేసరికి స్కాట్లాండ్ 2.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 19 పరుగులతో ఆడుతోంది. జేసన్ హోల్డర్ బౌలింగ్‌లో మైఖేల్ జోన్స్ (1) ఔటయ్యాడు.

# రంగంలోకి శ్రీలంక.. భారత్‌తో మ్యాచ్‌పై పునరాలోచనలో పాకిస్థాన్?







**భారత్‌తో మ్యాచ్ బాయ్‌కాట్‌పై పునరాలోచించాలని పాక్‌ను కోరిన శ్రీలంక**

**మ్యాచ్ జరగకపోతే తీవ్ర ఆర్థిక నష్టాలు తప్పవన్న శ్రీలంక క్రికెట్ బోర్డు**

**శ్రీలంక అభ్యర్థనపై తమ ప్రభుత్వంతో మరోసారి సంప్రదిస్తామన్న పీసీబీ**

**సోమవారం నాటికి ఈ అంశంపై తుది నిర్ణయం వెలువడే అవకాశం**

**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలన్న నిర్ణయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) పునరాలోచనలో పడింది. ఈ మ్యాచ్‌ను నిర్వహించకపోతే తీవ్రంగా నష్టపోతామని టోర్నీ సహ ఆతిథ్య దేశమైన శ్రీలంక విజ్ఞప్తి చేయడంతో... పీసీబీ ఈ అంశాన్ని మరోసారి తమ ప్రభుత్వంతో సంప్రదించాలని భావిస్తోంది.ఈ నెల 15న కొలంబో వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరించొద్దని కోరుతూ శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) పీసీబీకి ఒక ఈమెయిల్ పంపింది. ఈ కీలక మ్యాచ్ రద్దయితే తమ బోర్డుకు గేట్ మనీ, హాస్పిటాలిటీ అమ్మకాల రూపంలో భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని ఎస్ఎల్‌సీ అధ్యక్షుడు షమ్మీ సిల్వా.. పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీకి నేరుగా వివరించారు. అంతేకాకుండా ఇది శ్రీలంకలో టోర్నమెంట్ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

శ్రీలంకతో పాకిస్థాన్‌కు ఉన్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా వారి అభ్యర్థనను తేలిగ్గా తీసుకోలేమని పీసీబీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం దేశంలో లేని మొహ్సిన్ నఖ్వీ, తిరిగి వచ్చాక ఈ విషయాన్ని పాక్ ప్రధాని దృష్టికి తీసుకెళతానని షమ్మీ సిల్వాకు హామీ ఇచ్చారు. శ్రీలంక విజ్ఞప్తిని పాకిస్థాన్ తిరస్కరించిందంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని, సోమవారం నాటికి దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.వాస్తవానికి పాకిస్థాన్ జట్టు టీ20 వరల్డ్ కప్‌లో ఆడేందుకు ఆ దేశ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా, భారత్‌తో మ్యాచ్ ఆడకుండా నిబంధన విధించింది. దీంతో పీసీబీ ఈ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు ప్రకటించింది. గతంలో పాకిస్థాన్ పర్యటనలో తమ ఆటగాళ్లకు భద్రతాపరమైన ఆందోళనలు ఎదురైనప్పుడు, శ్రీలంక ప్రభుత్వం తమ జట్టును వెనక్కి పిలవకుండా టూర్‌ను పూర్తి చేసేలా ఆదేశించిందని, ఈ నేపథ్యంలో శ్రీలంక విజ్ఞప్తికి ప్రాధాన్యం ఏర్పడిందని విశ్లేషకులు అంటున్నారు.

# సొంత సంపాదన : ఈ టాలీవుడ్ హీరోల ఆస్తి ఎన్ని కోట్లంటే?

టాలీవుడ్ హీరోలు అంటే కేవలం వెండితెరపై మెరిసే నటులే కాదు, వారు పక్కా బిజినెస్ మైండ్ ఉన్న సంపన్న వ్యక్తులు కూడా. సినిమాల ద్వారా వచ్చే రెమ్యూనరేషన్‌తో పాటు రియల్ ఎస్టేట్, స్టూడియోలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ మరియు సొంత వ్యాపారాల ద్వారా వీరు భారీగా ఆర్జిస్తున్నారు. మన అభిమాన హీరోల సంపాదన ఏ స్థాయిలో ఉంది? బాక్సాఫీస్ వద్దే కాకుండా ఆస్తుల విషయంలోనూ ఎవరెవరు ఏ స్థానాల్లో ఉన్నారో తెలుసుకోవాలనే ఆసక్తి ప్రతి అభిమానికి ఉంటుంది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.



**అగ్రస్థానంలో సీనియర్ స్టార్స్:**
టాలీవుడ్‌లో అత్యధిక ఆస్తులు కలిగిన హీరోల జాబితాలో కింగ్ నాగార్జున అగ్రస్థానంలో నిలుస్తారు. అన్నపూర్ణ స్టూడియోస్, కన్వెన్షన్ సెంటర్లు , ఇతర వ్యాపారాల ద్వారా ఆయన ఆస్తి సుమారు రూ. 800 నుండి 900 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఇక మెగాస్టార్ చిరంజీవి సుమారు రూ. 650 నుండి 700 కోట్ల ఆస్తులతో రెండో స్థానంలో ఉన్నారు. దశాబ్దాలుగా ఇండస్ట్రీని ఏలుతున్న ఈ సీనియర్ హీరోలు కేవలం సినిమాల ద్వారానే కాకుండా, తెలివైన పెట్టుబడులతో తమ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. వారి వెనకే విక్టరీ వెంకటేష్ (రూ. 120–150 కోట్లు), నందమూరి బాలకృష్ణ (రూ. 100–120 కోట్లు) కూడా భారీ స్థిరాస్తులతో కొనసాగుతున్నారు.







**గ్లోబల్ స్టార్స్ మరియు యువ హీరోల జోరు:**
ప్రస్తుత తరం హీరోల్లో మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్ మరియు ప్రభాస్ పోటాపోటీగా ఉన్నారు. మహేష్ బాబు తన సినిమాలతో పాటు ఏఎంబీ సినిమాస్, పలు బ్రాండ్ యాడ్స్ ద్వారా రూ. 350 నుండి 400 కోట్ల ఆస్తిని కలిగి ఉన్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రూ. 350–370 కోట్లు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ రూ. 350 కోట్లు, మరియు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కూడా దాదాపు రూ. 350 కోట్ల మేర ఆస్తులు కలిగి ఉన్నట్లు సమాచారం. ఈ హీరోలు ఒక్కో సినిమాకు తీసుకునే భారీ రెమ్యూనరేషన్ వారి ఆస్తుల పెరుగుదలకు ప్రధాన కారణం అవుతోంది.

**మాస్ హీరోల ఆర్థిక సామ్రాజ్యం:**
మాస్ హీరోలుగా పేరు తెచ్చుకున్న జూనియర్ ఎన్టీఆర్ మరియు పవన్ కళ్యాణ్ కూడా ఆర్థికంగా బలంగానే ఉన్నారు. తారక్ ఆస్తి విలువ సుమారు రూ. 250 నుండి 300 కోట్ల వరకు ఉండగా, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆస్తుల విలువ రూ. 200 నుండి 250 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. వీరు కేవలం నటులుగానే కాకుండా వివిధ సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా ఉంటూనే, తమ సంపాదనను పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారు. మొత్తానికి టాలీవుడ్ స్టార్స్ బాక్సాఫీస్ కలెక్షన్ల రేసులోనే కాదు, వ్యక్తిగత ఆస్తుల విషయంలో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు.

ఈ గణాంకాలను చూస్తుంటే టాలీవుడ్ హీరోలు కేవలం నటనకే పరిమితం కాకుండా, ఒక పక్కా వ్యూహంతో తమ ఆర్థిక భవిష్యత్తును నిర్మించుకుంటున్నారని అర్థమవుతోంది.

**పింక్ సాక్షి మాలిక్ సాఫ్ట్ గ్లామ్ మూమెంట్‌లో అందంగా ఉంది**



**నభా నటేష్ బ్లూ డ్రీమ్స్ మీకు నిద్రలేని రాత్రులను అందిస్తాయి**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com